కథ

# పాజిటివ్ రీకాల్

**కొన్నేళ్ళ క్రితం మారుతి కార్ల కంపెనీవారు అమ్మిన కొన్ని కార్లలో ఏదో లోపం (డిఫెక్ట్) వున్న విషయం వాటిని అమ్మేసిన తరువాత కనుగొన్నారు. అయితే వారి ఉత్పాదనా వ్యవస్థలో వారు తయారుచేసిన కార్లన్నీ వాటి, వాటి యింజను, ఛాసిస్ నంబర్ల వారీగా గుర్తించబడి, నమోదు చేయబడి వుంటాయి. అంతే కాక ప్రతి కారుకి వాడిన ముడి సరుకులు విడి భాగాలు ఎవరినుండి కొన్నదీ, ఎప్పుడు కొన్నదీ, వాటి మీద ఎవరెవరు ఏఏ పనులు చేసినదీ వగైరా వివరాలన్నీ నమోదు చేసి వుంచుతారు.**

ఈ విధంగా వివరాలు నమోదు చేసి వుంచడం వల్ల అమ్మేసిన తరువాత కూడా అమ్మిన కార్లలో కొన్నిటిలో లోపాలు వున్న విషయం తెలియగానే వారికి ఏఏ కార్లలో యీ లోపాలున్నదీ కనుక్కోవడం కష్టం కాలేదు. వెంటనే పత్రికాముఖంగా లోపాలున్న కార్ల యింజను, ఛాసిస్ నంబర్ల వివరాలు ప్రకటించారు. అలా లోపాలున్నందుకు తమ విచారం వ్యక్తం చేస్తూ ప్రకటన చేశారు. అలా ప్రకటించి, ఆయా లోపాలున్న కార్లను వినియోగదార్లు తమకు దగ్గరగా వున్న మారుతి సర్వీస్ సెంటర్లకి తీసుకురమ్మని, ఆ విధంగా తీసుకువచ్చిన కార్లలో లోపాలు సరిచేసి, ఆ కార్లను స్వంతదారులకి అప్పచెప్పేరు. ఈ విధమైన సంస్థాగతమైన గుర్తింపువ్యవస్థ వుండడం వల్ల వినియోగదారులకు అవసరమైన సేవలు అందించగలిగారు ఆ కంపెనీ వారు.

కొన్నేళ్ళ క్రితం యింటెల్ కంపెనీవారు ఉత్పత్తి చేసిన కంప్యూటర్ చిప్స్‌లో కూడా యిటువంటిదే ఏదో సమస్య వచ్చినట్టు వార్తాపత్రికలలో చదివినట్టు గుర్తు. వారు కూడా పైన మారుతి కంపెనీ వారు చేసిన విధంగానే చేసి తమకు వినియోగదారులు ఎంత ముఖ్యమో చాటుకొన్నారు. లోపాలున్న చిప్స్ కొన్న వినియోగదార్లందరికీ, అవి వెనక్కి తీసుకొని లోపాలు లేని చిప్స్ యిచ్చేరు.

నాణ్యతా దృక్పథం (క్వాలిటీ కాన్షస్‌నెస్) వున్న యాజమాన్యాలు తమకు వినియోగదార్లే దేవుళ్ళని, వాళ్ళ సంతృప్తే తమ వ్యాపారానికి అతిముఖ్యమైన పెట్టుబడి అని చాటుకోడానికి వుపయోగించే పైనుదహరించిన గుర్తింపు వ్యవస్థని పాజిటివ్ రీకాల్ వ్యవస్థంటారు. ఈ వ్యవస్థ పనిచేయవలసిన తీరులో పనిచేస్తున్న సంస్థలలో, ఒకవేళ తెలియకుండా ఏవైనా లోపాలు దొర్లినా, ఆయా ఉత్పత్తులు ఉత్పాదనాప్రక్రియ (ప్రొడక్షన్ ప్రాసెస్)లోనే యింకా వున్నా లేక ఉత్పాదనా ప్రక్రియ పూర్తయి, అమ్మకం జరిగిపోయి వినియోగదారుడికి చేరిపోయినా సరే వాటిని తేలికగా గుర్తించవచ్చు. ఈ విధమైన వ్యవస్థను వాడే సంస్థలు తమకు వినియోగదారుడు ఎంత ముఖ్యమో అందరికీ కనబడేలా చూపవచ్చు.

మరి భగవంతుడు సృష్టించిన మనిషే యిటువంటి వ్యవస్థని రూపొందించుకోగలిగినప్పుడు, మనిషిని సృష్టించిన భగవంతుడికి యివన్నీ తెలియవా! సృష్టికర్తకి వినియోగదారుడు, భూమ్మీద తను సృష్టించిన ఈ సమాజం కదా! మరి సమాజాన్ని అతలాకుతలం చేసేస్తున్న ఉత్పత్తులని ఎందుకు సృష్టిస్తున్నట్టు! డబ్బు మీద వ్యామోహంతో రకరకాల అవినీతి చర్యలకి పాల్పడుతూ, సమాజంలోనే అంతర్భాగమైపోయిన ఎందరో..ఎందరో..వీరంతా భగవంతుడి సృష్టిలో లోపాలు కాదా? వీరిలో చాలామంది తమ చర్యలని అతి లాఘవంగా సమర్ధించుకోగల సత్తా వున్న వాళ్ళు. ఉత్పత్తిదారుడికి ఉత్పత్తిలో లోపాలు లేకుండా చూడడమే కాక, ఉత్పత్తిలో వినియోగదారుడికి అవసరమైన నాణ్యత పొందుపరచవలసిన బాధ్యత లేదా? విచిత్రమేమిటంటే యీ విధమైన లోపాలున్న ఉత్పత్తులు మొత్తం ఉత్పత్తిలో చాలా చిన్న శాతం! అయినా వాటిని వినియోగదారుడికి చేరకుండా ఆపలేకపోతున్నాడా సృష్టికర్త! అందుకే ఏ సంస్థకైనా వ్యవస్థ ముఖ్యమనేది!

★ ★ ★

ఈ విధంగా వాపోయేడు వెంకట్రావు తన మిత్రులైన రమేష్, సత్యనారాయణలతో. ''బాగుందిరా వెంకట్రావ్! ఏమిటి నీ వుద్దేశ్యం? బ్రహ్మదేవుడు మనుషులని తయారుచేసే కర్మాగారం పెట్టుకొన్నాడా? మనుష్యులని సృష్టించి, సమాజంలోకి పంపి మీరు బతికే పద్ధతులని మీరు డిజైన్ చేసుకోండిరా అబ్బాయిలూ అని పంపితే, మనం మన సమాజాన్ని కంపు కొట్టించేసుకొని, దేవుడిని తప్పు పట్టడం భావ్యమా? నీ ఆలోచన సరిగా లేదు'' అన్నాడు సత్యనారాయణ.

సత్యనారాయణకి కొంచెం దైవభక్తి ఎక్కువ. సరదాకి కూడా దేవుడినేమీ అనడు. అనడానికి కొంచెం భయపడతాడు. దేవుడేమిటి, తప్పు చేయడమేమిటి అని అతని వాదన. రమేష్ మటుకు ఏదో ఆలోచనలో మునిగిపోయినట్టున్నాడు. ఏమీ మాట్లాడలేదు.

''అది కాదోయ్ సత్యనారాయణా! దేవుడసలు వున్నాడా? దేవుడు 'ఆమ్ని పొటెంట్, ఆమ్ని ప్రెజెంట్, ఆమ్ని నాలెడ్జబుల్, ఆమ్ని..ఆమ్ని..' కదా! దేవుడే కనక వుంటే యివన్నీ సహిస్తూ, చూస్తూ కూర్చోడు కదా? మనమంతా దేవుడి బిడ్డలం కదా! ఒకవేళ కొన్ని 'డిఫెక్టివ్స్' భూమిమీదకి పంపినా, పరిస్థితి విషమించడం చూస్తే ఛస్తే వూరుకోడు. డెఫినిట్‌గా ఆ డిఫెక్టివ్‌ని 'రీకాల్' చేసేస్తాడు. ఎవరికైనా తమ ఉత్పత్తులు సరిగా పనిచెయ్యడమే కదా కావలసినది! నేననుకోవడం దేవుడు మనకు అవసరమైన కాన్సెప్టే కానీ దేవుడికి సృష్టికి ఏమీ సంబంధం లేదు. ఈ సృష్టి అంతా మనలాటి వాళ్ళే ఎవరో చేస్తున్న పని. కాకపోతే అది ఎవరో మానవ మేధస్సుకి యింకా అర్ధం కావడం లేదు. చూస్తూండు సత్యనారాయణా, ఏదో ఒకరోజు నువ్వే వప్పుకుంటావు. దురదృష్టవశాత్తు నేను యిప్పుడు వెంటనే నీకు ఋజువులు చూపలేను''


వెంకట్రావు తన వాదన వదలలేదు. వెంకట్రావు ఆలోచనాధోరణి మీద అతను చేసే ఉద్యోగప్రభావం వున్నట్టుగా తోస్తుంది. వెంకట్రావు వివిధ సంస్థలకి నాణ్యతా వ్యవస్థలను రూపొందిస్తుంటాడు. అలా రూపొందించడానికి అవసరమైన మార్గదర్శక సూత్రాలని అతను మనసా, వాచా, కర్మణా నమ్ముతాడు. ఈ విషయం అతని భార్య కూడా వప్పుకుంటుంది. ఎందుకంటే యింట్లో కూడా వెంకట్రావు తన వృత్తిలో వాడే సూత్రాలనే పాటిస్తుంటాడు!

★ ★ ★

భూమ్మీద విశాఖపట్నంలో వెంకట్రావు, సత్యనారాయణ, రమేష్ యిలా చర్చించుకొంటుండగా, మానవ మేధకి అందని ఓ పాలపుంతలో, మానవుడు వూహించలేనంత దూరంలో, భూమికి కొన్ని కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో, ఒకానొక కాన్ఫరెన్స్ రూమ్‌లో యీ విషయం మీదే వాడిగా, వేడిగా చర్చ జరుగుతున్నాది.

★ ★ ★

సూర్యభగవతి



విష్ణుమూర్తి భూప్రపంచాధినేత. బ్రహ్మదత్ సృష్టి డిపార్ట్‌మెంట్‌కి బాస్. ఉత్పత్తి, నాణ్యతానియంత్రణ (క్వాలిటీ కంట్రోల్) వగైరాలన్నీ బ్రహ్మదత్ బాధ్యతలే. శివన్ బాధ్యతలు డిస్పాచ్ మరియు ఉత్పత్తులు తమ 'యూజ్‌ఫుల్ లైఫ్' పూర్తి చేసేక (జీవించేక) అవి పర్యావరణాన్ని పాడుచేయకుండా వాటి డిస్పోజల్. మొత్తం సంస్థ యొక్క పనితీరు యుగానికోసారి సమీక్షిస్తుంటారు. ఈ సమీక్ష విష్ణుమూర్తి ఆధ్వర్యంలో జరుగుతుంది. వీళ్ళ యుగం మానవుల ఐదు వేల యేళ్ళకి సమానం. సమీక్షల మధ్య ఒక యుగం సమయం వున్నా యిప్పటివరకూ ఏ సమస్యా రాలేదు.

ఈ సమీక్ష జరపడానికి అవసరమయిన వివరాలు అంతా రిపోర్టుల రూపంలో అందరు వుద్యోగులూ సమర్పిస్తారు. గడిచిన యుగంలో వివిధ డిపార్టుమెంటులలో ఎదుర్కొన్న సమస్యలూ, వాటి మీద జరిగిన విశ్లేషణా, సమస్యలకి మూల కారణాలూ, సమస్యలను ఎలా సరిచేశారో వగైరా వివరాలన్నీ సమీక్షకై సమర్పించిన రిపోర్టులలో పొందుపరుస్తారు. విష్ణుమూర్తిగారికి రిపోర్ట్ చేసే మార్కెట్ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ వారు భూమ్మీద మానవుడి నడత, పెర్ఫార్మెన్స్‌కి సంబంధించిన వివరాలు సబ్మిట్ చేస్తారు. ఇలా అందరూ తమ, తమ రిపోర్టులని సమీక్షకి రెండు సంవత్సరాల ముందుగా యిస్తారు. ఈ రిపోర్టులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి నోట్సు తయారు చేసుకొంటారు విష్ణుమూర్తి. నిర్ణీత సమయానికి సమీక్ష ప్రారంభమయింది. యుగానికో సమీక్షాయె! విష్ణుమూర్తి అందర్నీ ఆహ్వానించి ఎక్కువ సమయం వృధా చేయకుండా తన ఉద్దేశ్యాలని చెప్పడం ప్రారంభించారు.

''రెండు వేల యుగాల నుండి మనం నడుపుతున్న భూమి, మనం యిక నడపలేమేమో అని నాకు అనిపిస్తున్నది. ఏమి జరుగుతున్నది? మనం భూమిని గుర్తించి, అక్కడ ఈ రకంగా మానవులని సృష్టించాలని నిర్ణయించినప్పుడు మనం మానవులని డిజైన్ చేశాం. ఆనాటి నుండి, మానవుడి మెదడుని నిరంతరం అభివృద్ధిపరుస్తూ వచ్చాం. ఇంతకుముందు సమీక్షలో కూడా అంతా సవ్యంగా వుందని మనం సంతృప్తి వ్యక్తం చేశాం. జస్ట్ ఈ ఒక్క గడిచిన యుగంలోనూ ఏదో జరిగింది. మనం కనుక్కోలేకపోయాం. బ్రహ్మా! అయాం సారీ! అయాం టెరిబ్లీ డిసపాయింటెడ్. మీరేం చెప్తారు? ఏమైనా వుందా? మనం భూమ్మీద ఈ తమాషా సరదాకి ప్రారంభించేం. అవునా? ఏ ప్రయోజనమూ ఆశించలేదు. ఇన్నాళ్ళూ కొంచెం తీరిక దొరికితే నేను భూమినే చూస్తుండేవాడిని. నాకు మన పోటీదారుల స్ట్రాటజీలకి కౌంటర్ స్ట్రాటజీలతో తీరికే దొరకదు. అలాంటప్పుడు

ఈ విధంగా భూమిని చూడడం చాలా బాధా కరం. మనమేమేనా చెయ్యగలమా? బ్రహ్మదత్, మన పాజిటివ్ రీకాల్ వ్యవస్థ పటిష్టమైనదేనా? శివన్, మనం ఈ లోపాలున్న మానవులని రీకాల్ చెయ్యగలమా? లేకపోతే లెటజ్ క్లోజ్ దిస్ యాక్టి విటీ'' అని నిప్పులు చెరిగేరు విష్ణుమూర్తి.

బ్రహ్మదత్ వివరణ యివ్వడం ప్రారంభించేరు. ''సర్! నిజమే. మీరన్నదంతా నిజమే. మనం మానవుడి మెదడుని నిరంతరం అభివృద్ధి చేస్తూ వచ్చేం. మా అనాలిసిస్‌లో తేలిన విషయం ఏమి టంటే, యిదే మనం చేసిన తప్పు. దిస్ మే లుక్ ఎ బిట్ నెగెటివ్! కాని యిదే నిజం! మానవుడి మెంటల్ ఫాకల్టీస్ అభివృద్ధి చెందితే, ఆ అభివృద్ధిని తమ బాగుకోసం వాడుకొంటారని మనం అను కొన్నాం. గత యిరవై యుగ సమీక్షలలోనూ యిదే తమకి నివేదించాం. కానీ ఈ యుగంలో మా అంచనాలు తిరగబడ్డాయి. మేధస్సు అభివృద్ధి మానవుడిలో 'స్వార్ధం' అనే వొక విచిత్రమైన గుణాన్ని ప్రవేశపెట్టింది! ఇది మేం వూహించని పరిణామం. దీనివల్ల మానవుడు తన తోటి మాన వుడి మీద ఆధిపత్యం కోరుతున్నాడు. కన్సిడెరేషన్ ఫర్ అదర్స్ పూర్తిగా కోల్పోయేడు! ఎంతసేపూ యింకా, మరింకా ఆర్జించాలనే యావ పెరిగిపో తోంది. ఆర్జించినది పోయినప్పుడు తీసుకెళ్ళడం కుదరదు. తీసుకెళ్ళడమే సాధ్యమైతే కనుక వారి యావకి అంతుండేది కాదు. తమరు ఈపాటికే భూమిని క్లోజ్ చేసేసేవారు. ఈరోజు మనిషి చేసే ప్రతిపనీ స్వార్ధపూరితమైనదే! స్వంత లాభం కోసం ఎంతకైనా దిగజారుతున్నారు. ఆఖరికి మనం వాళ్ళకోసం, వాళ్ళు మనసులను ప్రశాం తంగా వుంచుకునేందుకు మనం వాళ్ళకిచ్చిన దేవుడు అనే కాన్సెప్ట్ కూడా వాళ్ళ స్వార్ధానికోసం వాడుకుంటున్నారు. దేశాల లెవెల్లోను, రాష్ట్రాల లెవెల్లోను, ఆఖరికి చిన్న, చిన్న లోకల్ గవర్న మెంట్స్ లెవెల్లోను, వ్యక్తి లెవెల్లోను..ఎక్కడ పడితే అక్కడ స్వార్ధం! ఇక అడక్కండి. మనం వొకం దుకు చేస్తే వాళ్ళు మరొకందుకు వాళ్ళ తెలివితేట లని వాడుతున్నారు. స్వయంధ్వంసకంగా (సెల్ఫ్ డిస్ట్రక్టింగ్) మారింది మనిషి తీరు. ఇదే పద్ధతిలో కొనసాగితే శివన్ అవసరం లేకుండా వాళ్ళు తమం టత తామే నాశనమయిపోతారు. సర్! మన రీకాల్ వ్యవస్థ పటిష్టమైనదే అయినా, రీకాల్ చెయ్యవలసి నవి చాలా ఎక్కువ కనుక, నేను రీకాల్ కష్టమని నమ్ముతున్నాను. సర్, మేము డిజైన్‌లో మార్పులు చేసేం. తమరు మేం చేసిన మార్పుల నామోదిస్తే, త్వరలోనే భూమి మీద పరిస్థితి మెరుగుపడుతుంది. నిజానికి మేం చేసిన మార్పులు పెద్ద గొప్పవేం కావు. మా అసిస్టెంట్ సూర్య చెప్పినది మేం ఆమోదించలేం. సూర్య థియరీ చాలా సరళమైనది. యుగమున్నర ముందు భూమిమీద సమస్యలేమీ లేవు కనుక, ఈ వ్యవధిలో మనం చేసిన ప్రొడక్ట్ ఇంప్రూవ్‌మెంట్స్ రివర్స్ చేస్తే చాలు పరిస్థితి నార్మల్‌కి వస్తుందని నిర్ణ యించాం. ఇవిగో డిజైన్ ఛేంజికి సంబంధించిన రిపోర్ట్'' విష్ణుమూర్తి ఆ పేపర్స్ అందుకొని వాటిని పరిశీలించారు. తన భృకుటిని ముడివేసి మరీ ఆలోచించారు. చివరికి చిన్న, చిన్న మార్పులు చేసి ఆమోదించారు. ''సరే. మీ వాదనతో నేను ఏకీ భవిస్తున్నాను. నేను మార్క్ చేసిన విధంగా డిజైన్ ఛేంజెస్ చెయ్యండి. అయితే ఈసారి సమీక్ష యుగ మయ్యేదాకా ఆగకుండా మధ్యలో ప్లాన్ చెయ్యండి. భూమి మీద పరిస్థితులు మళ్లీ బాగుపడతాయని నేను నమ్ముతున్నాను. ఒకవేళ మన ఆలోచనలు సరైనవి కాకపోతే ఈసారి మనం ఈ 'ప్రాజెక్ట్ భూమి'ని ఏమి చేయాలో ఆలోచిస్తాను.''

★ ★ ★

వెంకట్రావు ''కరెక్ట్ సర్! విష్ణు సర్! నేను ఎప్పుడూ చెప్తూనే వున్నాను. మీ వాళ్ళని సిస్టమేటి క్‌గా సమస్యని స్టడీ చేయమని. మీరే పెడచెవిని పెట్టారు. చాలా సంతోషం సర్!'' అంటూ తృప్తిగా నవ్వడం ప్రారంభించేడు.

భార్య మీనాక్షి ''ఏమండోయ్! నిద్రలో కూడా మీ గొడవ మీదేనా? రోజంతా సిస్టమ్స్, సిస్టమ్స్ అంటూ నాకూ, పిల్లలకీ క్లాసు పీకుతుంటారు. హాయిగా నిద్రేనా పోనివ్వరా? ఇంతకీ ఎవరికిట మీ క్లాసు?'' అని అడిగింది.

నిద్రలోంచి లేచిన వెంకట్రావు ''విష్ణుమూర్తికి'' అన్నాడు. ఈసారి ఆశ్చర్యపోవడం మీనాక్షి వంత యింది.

## కొత్త ఇమేజ్

**సినిమా ఛాన్స్‌లు ఎలా ఉన్నా తారలు ఎక్కడికెళ్లినా వారికుండే ఫాలోయింగ్ వైరై టీగా ఉంటుంది. శిల్పాషెట్టి సోదరి షమితా షెట్టి ఇప్పుడు కొత్త ఇమేజ్‌ని సొంతం చేసు కుంది. కొత్త కొత్త డ్రెస్‌లు వేసుకుంటూ, మంచి ఫుడ్ తీసుకుంటూ తన అందాన్ని రెట్టింపుచేసు కుంటోంది. అసలే అవకాశాల లేమి కార ణంగా తారలంతా బేజారైపోతున్న ఈరోజుల్లో ఈమె ఇంత హేపీగా ఉండడానికి కారణం ఏమిటో ఎవ్వరికీ అంతుచిక్కడం లేదు.**

